ప్రజాశక్తి
గురువారం 25 మే 2023
5
శ్రీకాకుళం

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నగరంలోని 80 అడుగుల రోడ్డులో గల గీతం డిగ్రీ కళాశాలలో మేజిక్ బస్సు ఫౌండేషన్ ఆధ్వర్యాన గురువారం జాబ్‌మేళాను నిర్వహించున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించే మేళాలో డెక్కన్ ఫైన్ కెమికల్స్, ఎస్‌బిఐ కార్డ్స్, అపోలో ఫార్మసీ, సోలేరా, బిగ్ బాస్కెట్, సిఇటిసి సోలార్ ఎనర్జీ, జయభేరి, నవతా ట్రాన్స్‌పోర్టు, మెడిప్లస్ వంటి కంపెనీలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు వారి డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బయోడేటాతో జాబ్‌మేళాకు హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9505150287, 7013608073 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

'ఉపాధి' రక్షణకు పోరు

- చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం విధానాలు
- జిల్లాలో క్రమేణా తగ్గుతున్న ఉపాధి వ్యయం
- పనులకు దూరం చేసే నిబంధనలతో నష్టపోతున్న వైనం
- నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

ఉపాధి హామీ... గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెడుతున్న చట్టం. వేడి నీళ్లకు చన్నీళ్లులా వ్యవసాయ పనుల్లేని రోజుల్లో నిరుపేదల ఆకలిని తీరుస్తోంది. వలసలను నివారిస్తూ ఉన్న చోటనే ఉపాధి కల్పిస్తూ వారికి భరోసానిస్తోంది. అంతకంటే ముఖ్యంగా వలసలను నివారించడంలో తనవంతు పాత్రను పోషిస్తోంది. ఇటువంటి చట్టాన్ని లేకుండా చేసేందుకు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. మొబైల్‌లో మస్టర్లు, ఫేషియల్ అటెండెన్స్ వంటి షరతులతో కూలీలను చట్టానికి దూరం చేసే చర్యలకు ఒడిగడుతోంది. సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం తమ పొట్టగొడుతోందని కూలీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి చట్ట రక్షణ కోసం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద గురువారం చేపట్టనున్న ధర్నాకు సమాయత్తమవుతున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఏవిధంగా నిర్వీర్యం చేస్తుందో జిల్లాలో చట్టం అమల్లో చోటుచేసుకుంటున్న మార్పులను పరిశీలిస్తే అవగతమవుతుంది. జిల్లాలో ఉపాధి హామీ చట్టం ప్రారంభం (2006)లో తొలుత 7.49 లక్షల మంది కూలీలు పనిచేసే వారు. యాక్టివ్ వర్కర్స్ పేరుతో ఆ సంఖ్యను కేంద్ర ప్రభుత్వం 6.08 లక్షలకు కుదించింది. జాబ్‌కార్డులనూ తగ్గించింది. గతంలో 4.32 లక్షల మందికి జాబ్‌కార్డులు జారీ చేయగా, వాటిలో 3.78 లక్షల కార్డులు మనుగడలో ఉన్నాయి. ఉపాధి హామీ పనుల వ్యయం పైనా కేంద్ర ప్రభుత్వం కోత పెడుతోంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనుల కోసం రూ.993.08 కోట్లను ఖర్చు చేశారు. ఆ తర్వాత ఆర్థిక సంవత్సరంలో రూ.620.51 కోట్లను వెచ్చించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.590.30 కోట్లను ఖర్చు చేసింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు రూ.188.89 కోట్లను వెచ్చించింది. బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గడంతో చేపడుతున్న పనులూ తగ్గుతున్నాయి. 2020-21లో 1.02 లక్షల పనులు చేపట్టగా, ఆ తర్వాత సంవత్సరంలో 75 వేల పనులు చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో 77 వేల రకాల పనులు చేపట్టారు.

'ఉపాధి'కి దూరం చేసే విధానాలు

ఉపాధి కూలీలకు అదనంగా చెల్లించే వేసవి భృతిని రెండేళ్లుగా ఆపేశారు. 2020-21 వరకు ఉపాధి హామీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా టిసిఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) టెక్నాలజీని వినియోగించేది. దేశవ్యాప్తంగా ఒకటే విధానం ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో 2021-22 ఉంచి ఎపిని కూడా ఎన్‌ఐసి (నేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) పరిధిలోకి తీసుకొచ్చింది. ఎండలతో భూమి గట్టి పడడం, వేసవిలో పెరిగే ఉష్ణోగ్రతల్లో పనిచేయడం కష్టంగా ఉంటుందని వేసవి భత్యం కింద ఫిబ్రవరిలో అదనంగా 20 శాతం, మార్చిలో 25 శాతం, ఏప్రిల్, మేలో 30 శాతం, జూన్‌లో 20 శాతం చొప్పున చెల్లించేవారు. ఇప్పుడు దాన్ని ఆపేసింది. మండుటెండలో రెండు పూటలా పనిచేస్తున్నా, రోజుకు కనీసం రూ.150 కూడా రావడం లేదు. కూలీలు మరో పనుల వైపు చూసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మొబైల్‌లో మస్టర్లు వేసే విధానం అమల్లోకి తీసుకురావడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. వారంలో ఆరు రోజులూ పని చేస్తున్నా, ఒకట్రెండు రోజులు ఆన్‌లైన్‌లో మస్టర్లు పడకపోవడంతో కూలీలు నష్టపోతున్నారు.

ప్రధాన డిమాండ్లు ఇవే...

- రెండు పూటలా పని రద్దు, సమ్మర్ అలవెన్స్ 40 శాతం
- వంద రోజులు పని పూర్తయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా పని కల్పించాలి.
- గ్రామాలతో పాటు పట్టణాల్లోనూ ఉపాధి చట్టం అమలు చేయాలి.
- పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు, నీళ్లకు రూ.పది, గునపానికి రూ.50, తట్టకు రూ.20 ఇవ్వాలి.
- ఆన్‌లైన్ మస్టర్లు రద్దు, పే స్లిప్‌లు ఇవ్వాలి.
- క్షేత్రస్థాయి మేట్లకు స్మార్ట్‌ఫోన్, పారితోషికం కింద రూ.ఐదు ఇవ్వాలి.

ధర్నాను జయప్రదం చేయాలి : వ్య.కా.స

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిర్ల ప్రసాదరావు, గంగరాపు సింహాచలం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో ఉపాధి చట్టానికి తీవ్ర ముప్పు ఏర్పడిందని, పేదలంతా ఐక్యమై చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద ఉదయం పది గంటలకు చేపట్టే ధర్నాకు అధిక సంఖ్యలో కూలీలు తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అక్టోబరు 31 వరకు గడువు

- ఆలోపు సమస్యలను పరిష్కరించాలి
- లేకుంటే నవంబరు 1 నుంచి మెరుపు సమ్మె
- ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజేశ్వరి

నిరసన దీక్షలో మాట్లాడుతున్న రాజేశ్వరి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అక్టోబరు 31వ తేదీ వరకు ప్రభుత్వానికి గడువు ఇస్తున్నామని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజేశ్వరి అన్నారు. ఆలోపు సమస్యలను పరిష్కరించకుంటే నవంబరు ఒకటో తేదీ నుంచి మెరుపు సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ఈనెల 31 వరకు చేపట్టే నిరసన దీక్షను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కొన్నాళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారానికి ఉద్యోగ, ఉపాధ్యాయులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలపై పోరాడుతున్నారని చెప్పారు. జీతం ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ఎపిజిఎల్ఐ, పిఎఫ్, సరెండర్ లీవ్ వంటి ఆర్థిక ప్రయోజనాలను ఇవ్వడం లేదని విమర్శించారు. ఉద్యోగుల జీతభత్యాలు సకాలంలో చెల్లించాలని గవర్నర్‌ను కోరినందుకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దునకు ప్రభుత్వం వేధింపు చర్యలు చేపట్టిందన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి అండగా నిలుస్తామని హామీనిచ్చారని, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయాలని కోరుతుంటే కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. డిఎలు చెల్లించకపోగా, చట్టబద్ధత లేని సంస్థలతో పిఆర్‌సి వేయించి నష్టదాయకమైన పిఆర్‌సిని అమలు చేశారని విమర్శించారు. మరోవైపు 12వ పిఆర్‌సి కోసం ఇంతవరకు కమిటీని నియమించలేదన్నారు. సిపిఎస్‌ను రద్దు చేస్తానని నమ్మించి ఉద్యోగులనుంచి ఓట్లు రాబట్టుకున్న వైసిపి ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రీతిలో వ్యవహరించిందని విమర్శించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి, ఒపిఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో సంఘ జిల్లా నాయకులు కె.నారాయణరావు, తులసి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

బదిలీలకు 347 దరఖాస్తులు

ఆన్‌లైన్‌లో మొదలైన ప్రక్రియ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఉపాధ్యాయుల బదిలీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ బుధవారం మొదలైంది. ఉపాధ్యాయుల బదిలీలపై ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను వెలువరించింది. దీంతోపాటు షెడ్యూల్‌నూ వెలువరించింది. అందులో భాగంగా బుధవారం నుంచి ఈనెల 28వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. తొలి రోజు 347 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య తెలిపారు. రాత్రి 12 గంటల వరకు సమయం ఉన్నందున వెయ్యి వరకు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు ధ్రుపపత్రాల పరిశీలన చేపట్టనున్నారు. 28, 29 తేదీల్లో ప్రాథమిక సీనియార్టీ జాబితాలను ప్రదర్శించనున్నారు. 30వ తేదీన అభ్యంతరాలను స్వీకరిస్తారు. 31 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించనున్నారు. జూన్ 2, 3 తేదీల్లో తుది సీనియార్టీ జాబితాలు ప్రకటిస్తారు. ఆలుగో తేదీన ఖాళీలను ప్రదర్శించనున్నారు.

కచ్చితమైన బదిలీలపై నేడు కొలిక్కి

ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా కొన్ని కచ్చితమైన బదిలీలు జరుగనున్నాయి. ఒక ప్రాంతంలో ఐదేళ్లకు మించి పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు బదిలీ కానుంది. దీంతో పాటు ఎనిమిదేళ్లు దాటి పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీ తప్పనిసరి కానుంది. జిల్లాలో ఎవరెవరు ఉన్నారు?, ఎంతమంది ఉన్నారనే అంశంపై విద్యాశాఖాధికారులు కసరత్తు చేస్తున్నారు. గురువారం దీనిపై ఒక కొలిక్కి వస్తుందని విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు.

లావేరు : నేలకొరిగిన అరటి పంట

వడగళ్ల వాన

ప్రజాశక్తి - బూర్జ

జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఈదురుగాలులతో పాటు వడగళ్ల వాన కురిసింది. ఉదయం నుంచీ ఎండ తీవ్రత, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు సాయంత్రం గాలులు, వర్షంతో ఉపశమనం లభించినట్లయింది. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు మేఘావృతమై కారుమబ్బుల వాతావరణం కమ్ముకుంది. ఈదురుగాలులు కూడిన వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. బూర్జలో వడగళ్ల వాన కురిసింది. ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం మండలాల్లో వర్షం కురిసింది. జి.సిగడాం, పొందూరులో చిరుజల్లులు కురిశాయి. నరసన్నపేట, పోలాకి, జలుమూరు, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాల్లో గాలులు, తేలికపాటి జల్లులు కురిశాయి. ఈదురుగాలులకు అరటి, మామిడి, పెసర, నువ్వు పంటలకు నష్టం వాటిల్లింది. గాలులకు విద్యుత్ సరఫరాను నిలిపివేయగా, గాలులు తగ్గిన అనంతరం సరఫరాను పునరుద్ధరించారు.

బూర్జ : కురిసిన వడగళ్ల వాన

'స్పందన' అర్జీలు రీ ఓపెన్ కారాదు

సరైన వివరాలు అందించని అధికారులపై చర్యలు : జెసి నవీన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జగనన్నకు చెబుదాం (స్పందన)లో వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించకపోవడం, అధికారులు ఇచ్చిన సమాధానంతో అర్జీదారులు సంతృప్తి కాకపోవడం వల్లే రీ ఓపెన్ అవుతాయన్న సంగతిని గుర్తించాలన్నారు. ఇకపై ఇటువంటివి పునరావృతం కారాదన్నారు. స్పందన రీ ఓపెన్ అర్జీలపై కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో బుధారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ ఓపెన్ అయిన అర్జీలపై సంబంధిత మండల, డివిజనల్, జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఎటువంటి ఫిర్యాదు అయినా క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రీ ఓపెన్ అయిన వాటిపై ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు తీసుకుంటున్న వివరాలు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సక్రమమైన సమాధానం ఇవ్వకుండా ఫైలును ముగించాలని చూస్తే అటువంటి అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తీసుకున్న చర్యలతో అర్జీదారు సంతృప్తి చెందాలన్నారు. ప్రజలకు సేవ చేసే సేవకులుగా ప్రభుత్వ ఉద్యోగులు మెలగాలన్నారు. ముఖ్యమంత్రి స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అంతే ప్రాధాన్యతతో ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ప్రతిరోజూ వెబ్‌సైట్‌లో వచ్చే అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్.వెంకట్రామన్, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు, గృహ నిర్మాణ సంస్థ పీడీ ఎన్.గణపతిరావు, జిల్లా సరఫరాల అధికారి డి.వి రమణ, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.శంకర్ నాయక్, పశు సంవర్ధకశాఖ జెడి ఎం.కిషోర్, స్పందన విభాగం పర్యవేక్షకులు భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి నవీన్

సమావేశంలో మాట్లాడుతున్న మోహనరావు

జీడి రైతులకు అన్యాయం

- జీడి పిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలి
- ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- 29న సచివాలయాల వద్ద ధర్నా
- రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

ప్రజాశక్తి - పలాస

80 కేజీల జీడి పిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర నిర్ణయించి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై జీడి రైతు సమస్యల సాధన సంఘం ఆధ్వర్యాన స్థానిక కళ్యాణ మడపంలో బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిది జిల్లాలో సాగవుతున్న జీడిని పంటగా గుర్తించడం లేదన్నారు. జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో 80 వేల మంది రైతులకు జీవనాధారంగా ఉన్న జీడి పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. వ్యాపారుల దయా దాక్షిణ్యాలకు వదిలేస్తోందని విమర్శించారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి రోజురోజుకూ ధర తగ్గించేస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో జీడిపప్పు ధర మాత్రం విపరీతంగా పెరిగిపోతుందన్నారు. జీడి రైతులు, వినియోగదారులు నష్టపోతుంటే వ్యాపారులు మాత్రం అధిక లాభాలను ఆర్జిస్తున్నారని చెప్పారు. రైతులకు న్యాయం చేయాల్సిన పాలకులు, అధికారులు వ్యాపారుల పక్షాన పనిచేస్తున్నారని విమర్శించారు. రైతు సంక్షేమమని చెప్తున్న ప్రజాప్రతినిధులు జీడి రైతులను ఆదుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీడి రైతులను గుర్తించి గుర్తించి జీడి పంటకు మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ మాదిరిగా జీడి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జీడి పంట అభివృద్ధికి ప్రోత్సాహకాలు ఇస్తూ, ప్రాంతీయంగా జీడి పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

జీడి పిక్కలకు మద్దతు ధర, కొనుగోలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 29న సచివాలయాల వద్ద ధర్నాలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జీడి రైతు సమస్యల సాధన సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, పౌర హక్కుల సంఘం నాయకులు పి.వెంకటరావు, రైతాంగ సమస్యల సాధన కమిటీ నాయకులు నల్ల హడ్డి, కె.హేమారావు చౌదరి, కౌలురైతుల సంఘం నాయకులు బి.ఆనందరావు, సిఐటియు నాయకులు ఎన్.గణపతి, టి.సింహాద్రి, రైతుకూలీ సంఘం నాయకులు వి.మాధవరావు, జి.బాలకృష్ణ, పిఒడబ్ల్యు నాయకులు పి.కుసుమ, కె.హేమావతి, ఉద్దానం విద్యా అభివృద్ధి వేదిక నాయకులు బి.ఓంకార్, గిరిజన సంఘం నాయకులు ఎస్.కుమార్ పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్లకు ఐరిష్ పరికరాలు

శ్రీకాకుళం అర్బన్ : వేలిముద్రలు పడని వారికి ఐరిష్ ఆధారిత ఆధార్ ధ్రువీకరణ ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ సూచించారు. ఐరిష్ పరికరాలను ఎండియు వాహనాల సిబ్బందికి అందించనున్నట్లు తెలిపారు. జెసి ఛాంబరులో ఎండియు రాష్ట్ర గౌరవాధ్యక్షులు రౌతు సూర్యనారాయణకు బుధవారం ఐరిష్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలకు ఈ మిషన్లను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్ఒ రమణ తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరుకు లక్ష్యాల సాధన

శ్రీకాకుళం అర్బన్ : భూమి లేని పేదలకు భూమి కేటాయింపునకు సంబంధించిన ప్రక్రియ ఈ నెలాఖరుకు పూర్తి కాగలదని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. అసైన్డ్ భూముల పంపిణీ, మ్యుటేషన్లు, ఒన్ టైమ్ కన్వెర్షన్ ఫీజు, వాటర్ ట్యాక్స్ తదితర అంశాలపై భూపరిపాలన శాఖ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో అసైన్డ్ భూముల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన ఒక నియోజకవర్గానికి చెందిన ప్రక్రియ వారంలోగా పూర్తవుతుందని, ఈ నెలాఖరుకు లక్ష్యాలను సాధిస్తామని హామీనిచ్చారు. అసైన్డ్ భూములకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్‌ల్యాండ్‌లో పొందుపరచాలని సంయుక్త కార్యదర్శి సూచించారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ఒటిసి, వాటర్ ట్యాక్స్‌లపై దృష్టిసారించాలన్నారు. కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ ఎం.రాజేశ్వరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాస్తవాలను గమనించండి

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార : ప్రజలను తప్పుదారి పట్టించేందుకు విపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు నమ్మొద్దని, వాస్తవాలని గుర్తించాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండలంలోని బలరాంపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రూ.8.50 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వచ్చాయన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, మూలపోర్టు నిర్మాణంతో జిల్లా రూపురేఖలే మారిపోతాయని చెప్పారు. కార్యక్రమంలో ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు, ఎంపిపి గొండు రఘురాం, తహశీల్దార్ రామారావు, గార ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ రాధామాధవి, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు గొండు కృష్ణమూర్తి, మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు కోనాడ నర్సింగరావు, మాజీ సర్పంచ్ కోనాడ నరసింహులు, ఎంపిటిసి కోట రామారావు, పీస గోపి తదితరులు పాల్గొన్నారు.

49,165 మందికి విద్యాదీవెన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జగనన్న విద్యా దీవెన కింద జిల్లాలోని 49,165 మంది విద్యార్థులకు రూ.36.73 కోట్లు విడుదలైనట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన విద్యా దీవెన కార్యక్రమానికి వర్చువల్ విధానంలో కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 49,165 మంది విద్యార్థులకు గానూ 44.301 విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.36.73 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 123 ఎస్‌సి విద్యార్థులకు గానూ రూ.15,26,959, 1,399 మంది ఎస్‌టి విద్యార్థులకు గానూ 1,306 మంది తల్లుల ఖాతాల్లో రూ.78.31 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. 45,065 మంది బిసి విద్యార్థులకు 40,550 మంది తల్లుల ఖాతాల్లో రూ.33,46,29,307, 1,686 మంది ఇబిసి విద్యార్థులకు గానూ 1,556 మంది తల్లుల ఖాతాల్లో రూ.14,71,7,161 జమ చేశామన్నారు. 161 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు గానూ 145 మంది తల్లుల ఖాతాల్లో రూ.11,59,954, 711 మంది కాపు విద్యార్థులకు గానూ 676 మంది తల్లుల ఖాతాల్లో రూ.72,27,137 జమ చేసినట్లు చెప్పారు. 20 మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు గానూ 18 మంది తల్లుల ఖాతాల్లో రూ.2,43,759 జమ చేసినట్లు వివరించారు. అనంతరం నమూనా చెక్కును అందించారు. కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎపి ఉమెన్ కోపరేటివ్ చైర్‌పర్సన్ బి.హేమమాలిని, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ గడెమ్మ తదితరులు పాల్గొన్నారు.

నమూనా చెక్కును అందిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రశాంతంగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

తొలి రోజు 450 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు పరీక్షకు 450మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉదయం నిర్వహించిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షకు 281 మంది గైర్హాజరు కాగా మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సర పరీక్షకు 169 మంది హాజరు కాలేదు. జిల్లావ్యాప్తంగా 86 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పరీక్షలకు జనరల్ కేటగిరీ నుంచి 4,511 పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 216 మంది గైర్హాజరయ్యారు. మిగిలిన 4,295 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఒకేషనల్ పరీక్షకు 1207 మంది హాజరు కావాల్సి ఉండగా 65 మంది గైర్హాజరు కావడంతో మిగిలిన 1142 మంది పరీక్ష రాశారు. ప్రథమ ఇంటర్‌లో 94.54 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సర పరీక్షకు జనరల్ కేటగిరీలో 1145 మందికి గానూ 141 మంది గైర్హాజరయ్యారు. 1004 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఒకేషనల్ కోర్సుల్లో 255 మందికి గానూ 28 మంది గైర్హాజరు కావడంతో 227 మంది పరీక్ష రాశారు. జిల్లాలో 87.93 శాతం మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు పరీక్ష రాశారని ఆర్ఐఒ ఎస్.తవిటినాయుడు తెలిపారు.

కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని నేతేరులో జగన్నాథ సాగరు చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఇందులో భాగంగా కూలీల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు పూట్లా పనిచేస్తే కనీస కూలి వస్తుందని అన్నారు. పనిచేసిన ప్రదేశంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కూలీలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి మౌలిక సదుపాయాలతో పాటు, తాగునీరు, నీడ కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్లె శ్రీనివా సరావు, మంత్రి శ్రీనివాసరావు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కేశవరాయనిపాలెం సర్పంచ్‌కు పరామర్శ

మండలంలోని కేశవరాయనిపాలెం సర్పంచ్ యాగాటి ఆదినారాయణను పరామర్శించారు. సర్పంచ్ తండ్రి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరామర్శించి సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట వైస్ ఎంపిపి అలుపాన నారాయణరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ గొర్లె శ్రీనివాసరావు, షణ్ముఖరెడ్డి, జి.రెడ్డి ఉన్నారు.

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం

వార్షిక తనిఖీల్లో భాగంగా నగరంలోని ఒకటో పట్టణ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్‌పి జి.ఆర్.రాధిక బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ముందుగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల రికార్డులను పరిశీలించారు. నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేరాల దర్యాప్తులో సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను గుర్తించాలని సూచించారు. ఆస్తి నేరాలు నియంత్రణకు రాత్రివేళల్లో గస్తీలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. ముఖ్య కూడళ్లు, దుకాణ సముదాయాలు, బ్యాంకులు, ఆలయాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిత్యం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

చెత్త కుండీలు నిండినా పట్టించుకోరా?

దుర్వాసనతో స్థానికుల ఇబ్బందులు

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో పారిశుధ్యం లోపించింది. ఎక్కడ చూసినా చెత్త చెదారంతో పేరుకుపోయింది. చెత్త కుండీలు నిండిపోయిన శుభ్రం చేసే పరిస్థితి కనిపించడం లేదు. పాలకులు, అధికారులు మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగుపరుచుతున్నామని చెప్పడమే తప్ప ఎక్కడ చూసినా పారిశుధ్యంగా ఉందని చెప్పాలి. అందుకు నిదర్శనమే పలాస మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే రహదారి సమీపం, పలాస ఇంద్ర గాంధీ చౌక్ నుంచి జూనియర్ కళాశాల వైపు వెళ్లే రహదారి పక్కన చెత్త కుండి నిండిపోవడంతో పాటు చెత్తాచెదారం రోడ్డుపైనే పేరుకుపోయింది. ఇదిలా ఉండగా, పలాస ఆంజనేయస్వామి ఆలయం నుంచి పలాస జీడి పిక్క బొమ్మ మధ్యలో రహదారిపై చెత్త చెదారం నిల్వ ఉండడంతో అటు వైపుగా ప్రయాణం చేస్తున్న పాదచారులు, ప్రయాణికులు, వాహన చోదకులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో విపరీతంగా దుర్వాసన వస్తుందని, అటువైపు నుంచి నడిచి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుందని స్థానికులు వాపుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు రోడ్డు ఉపయోగించిన చెత్తకుండీలను నిండిన వెంటనే తొలగించకపోవడం వల్లే ఇటువంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు అంటున్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని పదే పదే మున్సిపల్ సమావేశాల్లో కౌన్సిలర్లు అధికారులను నిలదీస్తున్నా... ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా తయారైంది. ఏదైమైనాప్పటికీ రోడ్డుపై ఏర్పాటు చేసిన చెత్త కుండీలు నైనా తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యంపై పట్టణ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, పాలకులు చొరవ చూపి కాశీబుగ్గ నుంచి పలాస వరకు రోడ్డుకి ఇరువైపులా ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఎప్పటికప్పుడు తొలగించి దుర్వాసన రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై నిల్వ ఉన్న చెత్త

ఈ విషయంపై పలాస మున్సిపల్ కమిషనర్ సీతారాంను వివరణ కోరగా రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోవడం వాస్తవం అన్నారు. తానూ రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోవడం చూశాను. ఎప్పటికప్పుడు రోడ్లపై చెత్తాచెదారం తొలగిస్తామని అన్నారు. మున్సిపాలిటీలో కంపాక్టు వాహనం పాడవడంతో కొంచెం ఇబ్బంది అవుతుందని చెప్పారు. తక్షణమే రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగిస్తామని తెలిపారు.

వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం అవసరం

వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు శ్రీధర్

ప్రజాశక్తి- రణస్థలం

కూలీలు తక్కువ ఉన్న ప్రాంతాల్లో డ్రోన్లు వంటి ఆధునిక సాంకేతికతపై రైతులు అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్ అన్నారు. మండలంలోని పైడిభీమవరం పంచాయతీ పరిసాంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన డ్రోన్ యంత్రంతో పురుగు మందుల పిచికారీపై బుధవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటల్లో పురుగు మందులు, ఎరువుల పిచికారీకి కూలీల కొరత అధికంగా ఉన్నందున రైతులు డ్రోన్ల వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగించడం వల్ల పంటకు

అవగాహన కల్పిస్తున్న శ్రీధర్

సరిపడ మందును 10 లీటర్ల నీటిలో కలిపి కేవలం 15 నిముషాల వ్యవధిలో ఎకరా పొలానికి పిచికారీ చేయవచ్చని అన్నారు.

దీనివల్ల రైతులకు శ్రమ, ఖర్చు తగ్గుతుందని అన్నారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 90 శాతం వరకు నీటినీ ఆదా చేయవచ్చని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన రైతు నాగిరెడ్డి కృష్ణారెడ్డికి చెందిన వేరుశనగ వ్యవసాయ క్షేత్రంలో శ్రీకాకుళానికి చెందిన శ్రీరవిరాజ్ ఆగ్రో సర్వీసెస్ వారి డ్రోన్ సహాయంతో పురుగు మందుల పిచికారీపై క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రాంతీయ మేనేజర్ ఆర్.హరిబాబు, సహాయ మేనేజర్ పి.తవిటినాయుడు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా శిబిరం

టెక్కలి: విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళీధర్ అన్నారు. స్థానిక ఆదియాంధ్రా వీధిలో జెవివి ఆధ్వర్యాన నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు మాట్లాడుతూ వారం రోజులుగా నిర్వహించిన శిబిరం ద్వారా విద్యార్థుల్లో ఉన్న ఆత్మన్యూనత భావాన్ని విడిచి ఒకరికొకరు సహకరించుకున్నారని, ఇటువంటి శిక్షణ అవసరమని అన్నారు. జెవివి జిల్లా అకాడమిక్ బాధ్యులు పాలవలస ధర్మారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో చాందస శంకుచిత భావాలు రూపు మాపాలని అన్నారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తూ... బహుమతులను అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం మాధవరావు, కార్యదర్శి ఉరజాన దుర్గాప్రసాద్, అంగన్వాడీ టీచర్ అనిత పాల్గొన్నారు.

బహుమతిని అందజేస్తున్న మురళీధర్

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణ శివారున శ్రీహరిపురం వద్ద ఉన్న సుందర్ రైస్ ఇండస్ట్రీస్ సమీపంలోని కాలువలో గుర్తు తెలియని మృతదేహం బుధవారం లభ్యమైంది. అటుగా స్థానికులు వ్యక్తిగత పనులపై వెళ్లడంతో దుర్వాసన వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ వై.కృష్ణ, పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఏడు రోజుల క్రితమే మృతి చెంది ఉంటాడని భావించారు. మృతుడి వయస్సు సుమారుగా 40 ఏళ్లు ఉంటుందని తెలిపారు. మృతదేహాన్ని జిల్లా కేంద్రాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి

వజ్రపుకొత్తూరు: మండలంలోని బైపల్లిలో ఉద్దానంలో కిడ్నీ వ్యాధితో కోడ కామరాజు (40) బుధవారం మృతి చెందారు. మృతుడు గతంలో విశాఖపట్నంలో ఓ ప్రయివేటు ఆస్పత్రిలో, ప్రస్తుతం పలాస ప్రభుత్వాస్పత్రిలో డయాలసిస్ సేవలు పొందారు. మృతుడికి భార్య ధనలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఇంటి పెద్ద దిక్కు మృతి చెందిడంతో వీధిన పడిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కామరాజు (ఫైల్)

నమూనా చెక్కును అందుకున్న చిన్నారులు

స్కాలర్‌షిప్‌లు అందజేత

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని కుష్టు వ్యాధి కాలనీలో నివాస ముంటున్న కుష్టు వ్యాధి ప్రభావిత కుటుంబాల్లో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా అప్ హోల్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ స్కాలర్ షిప్‌లను మంజూరు చేసింది. సంస్థ చైర్మన్ అంజూరి ఫిలిప్ తిమోతి పాల్గొని 22 మంది చిన్నారులకు నమూనా చెక్కులను బుధవారం అందజేశారు. చిన్నారుల స్కూల్ ఫీజుల కోసం ఈ మొత్తాన్ని వినియోగించాలని సూచించారు. ప్రతిఒక్కరూ ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

బూర్జ : మండలంలోని కొల్లివలస సబ్‌స్టేషన్ మరమ్మతులు చేపడుతున్న కారణంగా గురువారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎఇ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గుత్తావల్లి, లాభావం, మామిడివలస, కంట్లాం, తోటవాడ, అయ్యవారిపేట, అన్నంపేట, పి.ఎల్.దేవిపేట, అప్పలపేట, కె.కె.రాజపురం, రాజపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని అన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

ధర్నా చేస్తున్న వాలంటీర్లు

వాలంటీర్ల ధర్నా

శ్రీకాకుళం అర్బన్ : ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీరు వ్యవస్థలో వాలంటీర్లుగా పనిచేస్తున్న కొందరికి సేవామిత్ర పురస్కారం ఇవ్వకుండా అన్యాయం చేశారని పలువురు వాలంటీర్లు వాపోయారు. ఈ మేరకు ఎంపిడిఒ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. రాగోలు వాలంటీర్లు పాల్గొని తమకు జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు ఉద్దేశ్యపూర్వకంగా పురస్కారాలు రాకుండా చేశారని ఆరోపించారు. తక్షణమే మండలంలోని పురస్కారం అందని 37 మందికి సేవామిత్ర గౌరవ వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒ రఘును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

వరి విత్తనాలు సిద్ధం

మెళియాపుట్టి : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వరి విత్తనాలు సబ్సిడీ ద్వారా అందించినట్లు ఎఒ దానకర్ణుడు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బులు చెల్లించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న తదుపరి రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు. రైతులకు 90 శాతం రాయితీపై వరి విత్తనాలు అందిస్తున్నామని తెలిపారు.

పనులను పరిశీలిస్తున్న అప్పారావు

శివరాంపురంలో పారిశుధ్య పనులు

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి పంచాయతీ శివరాంపురంలో సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అధ్యక్షతన బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారాలున శుభ్రం చేయించి డంపింగ్ యార్డుకు తరలించారు. అనంతరం కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. కాలువల్లో చెత్తా చెదారాలను వేయరాదని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కళింగపట్నం అప్పారావు పాల్గొన్నారు.

దాసునాయుడు జన్మదిన వేడుకలు

నందిగాం: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి తెలుగు యువత జిల్లా అధ్యక్షులు ఎం.దాసునాయుడు జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో మదన్ గౌడ, రామారావు, రెడ్డి తరుణ్, మురళీకృష్ణ, రాహుల్, ఫాల్గుణరావు, ప్రకాశరావు పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

మెమొంటోను అందజేస్తున్న రవికుమార్

ప్రజాశక్తి- పొందూరు

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారతరత్న వచ్చేవరకూ టిడిపి పోరాడుతుందని జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. పొందూరు పట్టణంలోని పట్టుశాలి కళ్యాణ మండపంలో టిడిపి మండల అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఎన్‌టిఆర్ జయంత్సుత్యవంలో పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలలోనే అధికారంలోకి తీసుకు రాగలిగిన ఏకైక నాయకుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలువైపులా విస్తరించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఎన్‌టిఆర్ తరువాత రాష్ట్రంలో తెలుగువారి సత్తాను చాటిన నాయకుడు చంద్రబాబునాయుడని అన్నారు. అనంతరం ప్రముఖ రంగస్థల కళాకారులు ఉరిటి మురళీధరరావు, సింహాద్రి చిన్నయ్య ఆచారి మాస్టర్లకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. ను రవికుమార్, టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి వండాన మురళి, పట్టణ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగ పాల్గొన్నారు.

రామారావు వైద్యానికి దాతల సహకారం

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- కవిటి

బోన్ కేన్సర్‌తో బాధపడుతున్న మండలంలోని కొమ్ముపుట్టుగకు చెందిన తోట రామారావు వైద్యం కోసం దాతలు ఉదారంగా స్పందిస్తున్నారు. ఇటీవల ప్రజాశక్తిలో వచ్చిన 'ఆ పాటకు ప్రాణం పోద్దాం' కథనానికి స్పందిస్తున్న కొంతమంది దాతలు తన ఫోన్ పే నంబరుకు ఆర్థిక సాయం చేస్తుంటే, కొంతమంది వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు వ్యక్తిగతంగా కలిసి నగదు అందిస్తున్నట్టు రామారావు తెలిపారు. అదే విధంగా బుధవారం ఎస్‌జిఎఫ్ స్వచ్ఛంద సంస్థ రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. డ్రీమ్ హౌస్ శ్రీనివాస్ రూ.5 వేలు, జగతి నాయుడు రూ.5 వేలు, రామారావు స్నేహతులు దున్న బాలకృష్ణ, పి.లక్ష్మీనారాయణ, డి.ఉమాపతి కలిసి రూ.4,551లు రామారావుకు అందించారు. అనంతరం ఎస్‌జిఎఫ్ సభ్యులు మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని రామారావు కుటుంబ పరిస్థితి గుర్తించి, అతని వైద్యం కోసం దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఉదారంగా ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి హరికృష్ణ బిసాయి, ఆరింగి వెంకటరావు పాల్గొన్నారు.

రామారావు భార్యకు నగదు అందిస్తున్న సభ్యులు

బదిలీల సమస్యను పరిష్కరించాలని వినతి

వినతిపత్రం అంజేస్తున్న భాషోపాధ్యాయులు

శ్రీకాకుళం అర్బన్ : భాషోపాధ్యాయులు బదిలీల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని భాషోపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిసిని వసంతరావు, కూన రంగనాయకులు కోరారు. ఈ మేరకు డిఇఒ తిరుమల చైతన్యను బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ప్రాథమికోన్నత పాఠశాలల్లో 98 కంటే తక్కువ రోల్ ఉన్న కారణంగా బదిలీకి గురైన భాషోపాధ్యాయులకు రీ అపోర్షన్ పాయింట్లు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ యాజమాన్యంలో భాషా పండిత పోస్టులు లేని కారణంగా బదిలీలకు ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులు ఖాళీలు చూపించాలని అభ్యర్థించారు. నోషనల్ సీనియారిటీ మంజూరైన డిఎస్‌సి 2002 హిందీ పండితులకు నోషనల్ తేదీ నుంచీ సర్వీసు పాయింట్లు మంజూరు చేయాలని కోరారు. డిఇఒను కలిసిన వారిలో జిల్లా సహాధ్యక్షుడు కుప్పన్నగారి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి గొడబ మేరీప్రసాద్, జి.వినయ్‌కుమార్, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధి పనులు పరిశీలన

సోంపేట: మండలంలోని పలాసపురం పంచాయతీ లక్కవరంలో పాత చెరువు అభివృద్ధి పనులను స్థానిక సర్పంచ్ తడక జోగారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమృత్ సరోవర్ పథకం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెరువులో పూడికలు తీయడంతో పాటు చెరువు చుట్టూ రక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి పోలాకి రమణ, చిరంజీవి, మోహనరావు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న సర్పంచ్ జోగారావు

మాట్లాడుతున్న 'గుండ' దంపతులు

మంత్రి ధర్మానది అసత్య ప్రచారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో ఈ నాలుగేళ్ల వైసిపి పాలనలో ప్రజలకు తీరని అన్యాయం చేశారని, అయినా ప్రజలను మభ్య పెట్టేందుకు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఊరూరా సత్యదూరమైన ప్రచారం చేస్తూ ప్రజలను మళ్లీ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిలు ఆరోపించారు. అరసవల్లిలోని వారి స్వగృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వానికి, ప్రస్తుత వైసిపి పాలనకు ప్రజలు ఇప్పటికే బేరేజి వేసుకున్నారని అన్నారు. ఎవరెన్ని అసత్యాలు చెప్పినా నమ్మే స్థితిలో ౹్రపజలు లేరని అన్నారు. మాజీ సిఎం చంద్రబాబుపై విమర్శలు ధర్మాన వాస్తవాలను అంగీకరించాలన్నారు. ఒక్క ఎకరం భూమైనా చంద్రబాబు పేదల కోసం కొన్నారా? అన్ని ప్రశ్నించే ధర్మాన, గతంలో ప్రభుత్వం కొన్న భూమిని రియల్టర్లకు ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. మరో వైపు టిడ్కో ఇళ్ల నిర్మాణానికి 14 ఎకరాల భూమిని ఎవరు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. మాటల గారడీతో ప్రజలను మభ్యపెట్టినా వారు నమ్మబోరని హితవు పలికారు.

కళ్యాణి కుటుంబాన్ని అభినందనలు

నియోజకవర్గంలోని వప్పంగిలో వ్యవసాయ కుటుంబానికి చెందిన చల్లా కళ్యాణి సివిల్స్‌లో ర్యాంకు సాధించడం ఎంతో అభినందనీయమని, ఈ సందర్భంగా ఆమెతో పాటు తండ్రి అసిరి నాయుడికి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.

ఇసుక లారీలు అడ్డగింత

ప్రజాశక్తి- జలుమూరు

మండలంలోని పర్లాం సమీపంలో గల ఇసుక ర్యాంపు వద్ద నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలింపును మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి టిడిపి నాయకులతో కలిసి బుధవారం అడ్డుకున్నారు. పది టిప్పర్లు, మూడు ప్రొక్లెయినర్‌తో ఇసుక ర్యాంపు వద్ద జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. ఈ విషయంపై పోలీసులకు, స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో, రెవెన్యూ యంత్రంగం దృష్టికి ఫోన్‌లో తీసుకెళ్లారు. వారు సకాలంలో స్పందించకపోవడంతో రెండు గంటల పాటు ఎండలో నిరసన చేపట్టారు. అనంతరం అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఇసుక మాఫియాలో ఉన్నది ఎవరో ప్రజలు గమనిస్తున్నారని, అధికారులు వెంటనే స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక ర్యాంపు వద్దకు చేరుకున్న తహశీల్దార్ బి.సత్యంతో మాట్లాడి అక్రమ ఇసుక తరలింపు దారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

లారీని అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే రమణమూర్తి

నేడు స్పీకర్ పర్యటన

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల నిర్మించిన రహదారులను శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం గురువారం ప్రారంభించనున్నట్లు వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నరసాపురం, భగవాన్‌దాస్‌పేట, ఎరుకలపేట గ్రామాల్లో ఇటీవల నిర్మించిన రోడ్లను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నివాళ్లర్పిస్తున్న వాకర్స్

శరత్‌బాబుకు నివాళి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో స్టార్ వాకర్స్ ఆధ్వర్యాన సినీ నటుడు శరత్‌బాబు, ఎన్ఇఆర్ ఎక్స్‌లెన్స్ స్కూల్ అధినేత నడుకుదిటి ఈశ్వరరావు తండ్రి అప్పలకొండ దొరలు మృతి సందర్భంగా బుధవారం సంతాప సభ నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పుట్టి తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఎన్నో చిత్రాల్లో నటించి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన శరత్‌బాబు మృతి తీరనిలోటని అన్నారు. అప్పలకొండ దొర కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు, వ్యవస్థాపక అధ్యక్షులు గేదెల ఇందిరాప్రసాద్, మాజీ గవర్నర్లు పి.జి.గుప్త, జి.సత్యనారాయణ, స్టార్‌వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గోలీ సంతోష్, బి.దేవీప్రసాద్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

ప్రజాశక్తి- రణస్థలం

సైబర్ నేరగాళ్లు పెన్షనర్లను మోసం చేయడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారని, పెన్షనర్లు అప్రమత్తంగా ఉండాలని రణస్థలం, లావేరు మండలాల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పున్నాన నరసింహులునాయుడు ఒక ప్రకటనలో కోరారు. ఇప్పుడు సైబర్ నేరగాళ్లు పెన్షన్ హోల్డర్లను లైఫ్ సర్టిఫికెట్ ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయమని పిలుపునిస్తున్నారని అన్నారు. వారి వద్ద అపాయిమెంట్ తేదీ, ఉద్యోగ విరమణ తేదీ, పిపిఒ నంబరు, ఆధార్ కార్డు నంబరు, శాశ్వత చిరునామా, ఈ-మెయిల్ ఐడి వంటి పెన్షన్ హోల్డర్ల పూర్తి చేటా చెప్పాలని అడుగుతున్నారని హెచ్చరించారు. పెన్షన్‌దారుల పూర్తి డేటాను అందజేస్తూ... వారి జీవన్ ప్రమాణ్‌ను అప్‌డేట్ చేయడానికి ఒటిపిని షేర్ చేయమని పెన్షనర్లను కోరుతున్నారని అన్నారు. ఒటిపిని షేర్ చేసిన తరువాత మోసగాళ్లు పెన్షనర్ల బ్యాంకు ఖాతాపై ప్రత్యక్ష నియంత్రణ పొందుతారని అన్నారు. పెన్షన్ డైరెక్టరేట్ వారి జీవన ప్రమాణ్‌ను ఆన్‌లైన్ అప్‌డేట్ చేయడానికి ఏ పెన్షన్ హోల్డర్‌ను ఎప్పుడూ పిలవదని, జీవన్ ప్రమాణ్‌ను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయదని, ఇలాంటి నకిలీ కాల్‌లను నివారించాలని కోరారు.

130 మందికి వైద్య పరీక్షలు

మెళియాపుట్టి : మండలంలోని వసుంధర సచివాలయం పరిధిలోని రట్టిని పంచాయతీలో బుధవారం మెళియాపుట్టి పిహెచ్‌సి వైద్యాధికారులు గ్రీష్మ, అలేఖ్య ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రోగులకు ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని. బిపి, సుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. వేసవి దృష్ట్యా ఎక్కువగా నీరు, మజ్జిగ తీసుకోవాలన్నారు. గర్భిణులు తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రతినెలా ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయం ముద్దు

ప్రజాశక్తి- కవిటి

చిన్న, సన్నకారు రైతులకు సమీకృత వ్యవసాయ విధానంతో మేలు చేకూరుతుందని ఉద్యానశాఖ అధికారి పోలాకి మాధవీలత, ఎఫ్‌పిఒ ఎపిఎం ఈశ్వరరావు అన్నారు. వెలుగు ఆధ్వర్యాన ఎఫ్‌పిఒ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, కొబ్బరి రైతులకు ఐఎఫ్‌సి (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్)పై భైరిపురంలో బుధవారం శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 300 మంది మహిళా రైతులతో ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబానికీ 5 నుంచి 10 వ్యవసాయ, అనుబంధ కార్యక్రమాలు రుపొందంచడం ద్వారా వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో ఉండే సభ్యులు కచ్చితంగా ఎఫ్‌పిఒలో సభ్యులుగా ఉండాలని, వీరిని క్లస్టర్‌గా రూపొందించి సమీకృత వ్యవసాయ సాగుచేసేందుకు ఎఫ్‌పిఒ ద్వారా కృషి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు 365 రోజులు ఆదాయం వచ్చేలా చేసే ఈ సమీకృత వ్యవసాయ విధానం రైతులకు ఎంతోమేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎపిఎం గోవిందరావు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హెచ్‌ఒ మాధవీలత

వాలంటీర్లకు సన్మానం

జలుమూరు : వాలంటీర్లను సన్మానిస్తున్న పద్మప్రియ

ప్రజాశక్తి- జలుమూరు

సంక్షేమ పథకాలను పేదల వద్దకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ వాలంటీర్లు సంక్షేమ సారథులని వైసిపి రాష్ట్ర సిఇసి మెంబర్ ధర్మాన పద్మప్రియ అన్నారు. మండలంలోని పర్లాం, అందవరం, అల్లాడ, సైరిగాం సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లను ఆమె సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్లు చిత్తశుద్ధితో పని చేస్తున్నందువల్లే ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు. ఇదే తరహాలో రాగద్వేషాలకు అతీతంగా ప్రభుత్వ విధులను నిర్వర్తించాలని వాలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, వైసిపి మండల కన్వీనర్ కనుసు సీతారాం, అల్లాడ పిఎసిఎస్ చైర్మన్ మొజ్జాడ శ్యామలరావు, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు, ఎంపిడిఒ జి.వి.రవికుమార్, పంచాయతీ విస్తరణ అధికారి పి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేయడానికి వాలంటీర్ల వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని గరుడభద్ర సర్పంచ్ గూడ గిరిజ అన్నారు. గరుడభద్ర సచివాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు ఘనంగా సన్మానించారు. రాజాం సర్పంచ్, ఎంపిటిసిలు పిట్ట గీత, పిట్ట సుగుణ, సర్పంచ్ ప్రతినిధి ఈశ్వరరావు, పుష్పలత, కూర్మారావు, విజయలక్ష్మి, కార్యదర్శులు మోహన్, కళ్యాణి, విఆర్‌ఒలు గీతాంజలి, శ్రీకర్, శ్రీకాంత్, ఊర్వశి, అవినాష్, వెంకటేష్ పాల్గొన్నారు.

పోలాకి: మండలంలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ల సేవలు అమోఘం అని ఎంపిడిఒ ఈశ్వరరావు కొనియాడారు. చీడివలస, కె.పి.వలస, ఈదులవలస సచివాలయాల పరిధిలోని వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆర్.అప్పన్న రాజు, కె.వెంకటరావు, నందేసు, విఆర్‌ఒ కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పురపాలక సంఘంలో వాలంటీర్లు అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా పురస్కారాలు లభించాయని మున్సిపల్ కమిషర్ రమేష్ అన్నారు. ఈ మేరకు పురపాలక సంఘం పరిధిలో వాలంటీర్లకు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు, నగదు అందజేశారు. కారక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ ఇన్‌ఛార్జి చాట్ల తిరుపతి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన

మంత్రి ధర్మాన పరామర్శ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం పంచాయితీ అంబటివానిపేటకి చెందిన శీర కుటుంబ సభ్యులను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం పరామర్శించారు. ఇటీవల అదే కుటుంబంలోని పెద్ద రాము మృతి చెందారు. విషయం తెలుకున్న ప్రసాదరావు రాము కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా రాము చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొలివి వెంకటరమణ, ఎంపిటిసి శ్రీనివాస్, అంబటి చిన్నబాబు, గొలివి గోవింద పాల్గొన్నారు.

రామ్‌మల్లిక్‌నాయుడు...

లావేరు : లావేరుకు చెందిన టిడిపి కార్యకర్త బూడిద పార్వతీసం ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్ నాయుడు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బుడతవలస పంచాయతీ మెట్టవలస, నీలాపురం గ్రామాల్లోని టిడిపి కార్యకర్తలు బంధన సాయమ్మ కుమారుడు కరిమజ్జి సీతారాం, తండ్రి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులనూ పరామర్శించారు. ఈయన వెంట ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, లంకలపల్లి శ్రీనివాసరావు, జగ్గన్నదొర, ఆనందరావు, పొతురెడ్డి వెంకన్న, మాకన మురళీమోహన్ ఉన్నారు.

నవధాన్యాల సాగుకు ప్రాధాన్యం

రణస్థలం : ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతూ నవధాన్యాలు సాగుపై దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి పి.రేవతి అన్నారు. రణస్థలంలో నవధాన్యాలు విత్తనాలను (పిఎండిఎస్ ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ కిట్స్) బుధవారం మొదటి విడత తయారు చేసి అందజేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో రుతుపవనాలు ఆశాజనకంగా ఉన్నాయని, ముందస్తుగా వర్షాలు పడుతున్నందున నవధాన్యాలు వేసుకొని సాగు చేసుకోవాలన్నారు. దీని వల్ల భూమిలోని అన్ని పోషకాలు సమృద్ధిగా ఉండి ప్రధాన పంటకు కావాల్సిన సారవంతం దొరుకుతుందన్నారు. దీంతో పంటలు బాగా పండి దిగుబడులు పెరుగుతాయన్నారు. రైతులు వారి పొలంలో పంట మార్పిడి విధానం పాటించాలని, అప్పుడే దిగుబడులు పెరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి సునీత, మాస్టర్ ట్రైనర్ కంబపు కృష్ణ, సబ్ డివిజనల్ యాంకర్ జి.రాంబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీతులసి

కోటిపల్లిలో '104' సేవలు

పొందూరు: గ్రామాల్లో 104 వాహనం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మీతులసి అన్నారు. మండలంలోని కోటిపల్లి పంచాయతీలో బుధవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులకు, బాలింతలకు, వృద్ధులకు, మంచం పట్టిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య అధికారి శివశంకర్, ఎంఎల్‌హెచ్‌పి సతీష్, హెల్త్ అసిస్టెంట్ రమణ పాల్గొన్నారు.

మెమొంటోను అందజేస్తున్న వెంకటరమణ

గోవిందరావుకు సన్మానం

బూర్జ : వైసిపి మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు వైసిపి అభివృద్ధి కోసం నిరంతరం చేసిన సేవలే గుర్తింపునిచ్చిందని సమితి మాజీ అధ్యక్షులు, డిసిసిబి మాజీ అధ్యక్షులు, వైసిపి నాయకులు సిరిపురపు వెంకటరమణ అన్నారు. గోవిందరావు ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. విషయం తెలుసుకున్న వెంకటరమణ ఆయన స్వగృహం మదనాపురం వెళ్లి బుధవారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. గోవిందరావు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఖండాపు నవీన, డిసిసిబి డైరెక్టర్ వావిలపల్లి గోవిందరావు, పెద్దపేట ఉపాధ్యక్షులు డి.వి.నాయుడు పాల్గొన్నారు.

గరిష్ట కూలి అందేలా 'ఉపాధి'

సీతంపేట: ఉపాధిహామీలో వేతనదారులకు పూర్తి వేతనం రూ.272 అందేలా పనులు కల్పించాలని ఐటిడిఎ పిఒ కల్పన కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం ఐటిడిఎలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో ఉండాలన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ పట్టా ఉన్న లబ్ధిదారులకు 150 రోజులు పని కల్పించాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో జాబ్‌కార్డులు డిలీట్ అయ్యాయని ఫిర్యాదు చేస్తున్నారని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిఒక్కరికీ జాబ్ కార్డ్ ఉండాలని స్పష్టంచేశారు. వర్షాకాలంలో కూడా అందుకు తగ్గ పనులను గుర్తించాలన్నారు. చేపట్టిన పనులు రైతులకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. పని ప్రదేశంలో తాగునీరు సౌకర్యం కల్పించాలని సూచించారు.

శిక్షణతో నిరుద్యోగులకు ఉపాధి

ప్రజాశక్తి- రణస్థలం

మాట్లాడుతున్న రాజు

ఎంఎస్‌సి చదువుకున్న విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ ఎంతగానో ఉపయోగపడడంతో పాటు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని అరబిందో ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్‌ఆర్ డిపార్టమెంట్ యు.బి.ఎన్.రాజు అన్నారు. మండలంలోని వరిసాం పంచాయతీలో అరోబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యాన స్కిల్ డెవలప్‌మెంట్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం ఎంఎస్‌సి చదివిన విద్యార్థులకు ఫార్మాసిటీకాల్ క్వాలిటీ కంట్రోల్ అనలైటికల్ టెక్నిక్స్ శిక్షణను నాలుగు నెలలు అందిస్తున్నామని అన్నారు. బుధవారం ముగింపు సందర్భంగా 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నాలుగు నెలల శిక్షణలో అనుభవజ్ఞులై అధ్యాపకులచే, అధునాతన యంత్రలతో ఫార్మా అండ్ కెమికల్స్‌కు అవసరమైన శిక్షణ ఇచ్చామని అన్నారు. ఈ శిక్షణ వల్ల వివిధ ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవకాశం మెండుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆరోబిందో ఫార్మా ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ఇచ్ఛాపురం : పట్టణంలో ఆరో వార్డులో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, వారు కౌన్సిలర్ పరపటి మంజులతలు ప్రారంభించారు. ఈ మేరకు వైద్యులు 150 మందికి సుగర్, బిపి తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలనర్లు తాడి ఆదిరెడ్డి, బచ్చ జగన్, టెంక లక్ష్మి, సిహెచ్.జగన్నాయకులు, కిరణ్ బెహరా, పరపతి దానయ్యరెడ్డి, 13, 19 వార్డు కౌన్సిలర్లు ప్రతినిధులు నీలపు ఢిల్లీ, బొబ్బిలి నరసింహులు, వైసిపి టౌన్ యూత్ ప్రెసిడెంట్ పరపతి కోటేశ్వరరావురెడ్డి పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న రామారావు, రాజ్యలక్ష్మి

విజ్ఞాన శిబిరాలను వినియోగించుకోవాలి

ఎచ్చెర్ల : మాట్లాడుతున్న విద్యార్థి

లావేరు : ప్రతి విద్యార్థి క్రీడల్లో ముందుండాలని ట్రైన్ ఎస్ఐ ఎలమంచిలి రమాదేవి అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా బుధవారం మురపాక శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు క్రీడలు, యోగ, క్రమశిక్షణ గురించి తెలియజేశారు. చిన్నతనం నుంచే క్రీడలపై ఉత్సాహం ఉండాలన్నారు. ఉదయాన్నే వ్యాయామం చేసినట్లయితే మానసిక ప్రశాంతత ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, గ్రంథాలయ సహాయకు పి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

బలగ : ప్రతి విద్యార్థీ తాము ఎంచుకున్న లక్ష్యసాధన కోసం ప్రణాళికగా ముందుకు సాగాలంటే ఇలాంటి శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేను పేర్కొన్నారు. బలగ శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పిల్లలకు కథలు చెప్పడం, తెలుగు దినపత్రిక చదివించారు. కార్యక్రమంలో సహాయకులు కె.అనిత పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : మండలంలోని ధర్మవరం శాఖాగ్రంథాలయంలో నీరు దాని అవసరం, ప్రాధాన్యత గురించి గ్రంథాలయ అధికారి మల్లిపెద్ది చంద్రశేఖరరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రధానమని అన్నారు. నీరు ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్లాదం వెలివిరుస్తుందని చెప్పారు. భూమిపై ఉన్న నీటి వనరుల్లో సుమారు 97 శాతం సముద్రాల్లోనే ఉందని చెప్పారు. అంటే మనకు పనికొచ్చే నీరు కేవలం 3 శాతమే. జన వనరులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు బి.సూర్యనారాయణ, పాఠకులు ప్రకాష్, సూరిబాబు, మహేష్, జగదీష్, సురేష్, కిరణ్, శంకర్, 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్ పేపర్‌ను చదువుతున్న విద్యార్థిని

మాట్లాడుతున్న చింతాడ రవి

నిధుల సాధనలో సిఎం కృషి అమోఘం

ఆమదాలవలస : కేంద్రం నుంచి నిధులు సాధించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి అమోఘమని వైసిపి ప్రచార విభాగం ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. 2014-15 ఆర్థిక సంవత్సరం లోటు బడ్జెట్ నిధులు రూ.10,461 కోట్లు తెప్పించడంలో సిఎం కృషి ఎనలేనిదని అన్నారు. విభజన చట్టం హామీ ప్రకారం 2014-15 ఆర్థిక సంవత్సరం లోటు బడ్జెట్ సుమారు రూ.16,000 కోట్లు వచ్చాయని అన్నారు. జగన్ ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చర్చిస్తున్నారని అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన సభలో కేంద్రంతో తమ సంబంధాలు రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని, ఆనాడే ప్రధాని సమక్షంలోనే జగన్ తేల్చి చెప్పారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అన్నెపు కృష్ణ, రుప్ప దుర్గారావు, బుడుమూరు రామ్మోహన్, బొడ్డేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.